మూసాపేట : శాఖాపూర్ సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

జడ్చర్లలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

జడ్చర్ల టౌన్ : సంబురాలు చేసుకుంటున్న బాబానగర్ కాలనీ మహిళలు

నూతనోత్సాహం..

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- డ్యాన్స్‌లతో యువత జోరు
- రంగులతో మెరిసిన ముంగిళ్లు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు
- చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు
- పర్యాటకులతో కళ కళ లాడిన పార్కులు

జడ్చర్ల నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల, జనవరి 1 : జడ్చర్ల నియోజకవర్గంలోని మండలాల్లో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మధ్యరాత్రి 12గంటల తర్వాత కేక్‌కట్ చేసి 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024 సంవత్సరానికి స్వాగతం పలికారు. సోమవారం ఉదయం తెల్లవారు జామునే లేచి స్నానా లు ఆచరించి దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. జడ్చర్ల మండల, మున్సిపాలిటీ ప్రజలు నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే ఇంటిముందు రంగురంగుల రంగవల్లులను పర్చి వాకిట్లను అందంగా అలంకరించారు. కొత్త సంవత్సరంలో అందరు బాగుండాలని ప్రతి ఒక్కరూ ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని 24వ వార్డులోని సంతోషిమాత ఆలయంలో కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మం డలంలోని గంగాపూర్ లక్ష్మీచెన్నకేశవస్వామి, జడ్చర్లలోని వేంకటేశ్వరస్వామి, సత్యనారాయణస్వామి, కన్యకాపరమేశ్వరీదేవి, అయ్యప్పస్వామి, సకలదేవతల ఆలయాల్లో భక్తులు దర్శించుకొని పూజలు చేశారు. జడ్చర్ల నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో తన స్వగృహంలో సతీమణి శ్వేతాలక్ష్మారెడ్డితో కలిసి కేక్‌కట్ చేశారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, జనవరి 1 : మండల కేంద్రంతోపాటు గు డెబల్లూర్, మురహరిదొడ్డి, ముడుమాల, హిందుపూర్ తదితర గ్రామాల్లో సోమవారం నూతన సం వత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

ఆలయాలకు భక్తుల తాకిడి

మూసాపేట(అడ్డాకుల), జనవరి 1 : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఆలయాలకు భక్తుల తాకిడి పెరిగింది. అడ్డాకుల మండలంలోని శాఖాపూర్ గ్రామ శివారు కందూరు స్టేజీ వద్ద ఉన్న సాయిబాబా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అదేవిధంగా కందూరు రామలింగేశ్వరస్వామి ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారికి అభిషేకాలు, అర్చనలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కల్పవృక్షాల నీడలో బుజించి అక్కడే సేద తీరారు. ఆలయ సన్నిధిలో మహబూబ్‌నగర్ డీఎస్పీ మహేశ్ రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయాల కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, జనవరి 1 : నూతన(2024) సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం, అమిస్తాపూర్‌లోని శ్రీసాక్షిగణపతి ఆలయంలో, శిర్డీసాయిబాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా భక్తులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, మాజీ ఎంపీపీలు చంద్రమౌళి, చంద్రశేఖర్‌గౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

నారాయణపేట:కేక్ కట్‌చేస్తున్న అదనపు ఎస్పీ నాగేంద్రుడు

మూసాపేటలో..

మూసాపేట, జనవరి 1 : నూతన సంవత్సర సందర్భంగా మూసాపేట మండల కేంద్రంలోని రామలిస్వామి గుట్టపై శ్రీరాముడు ప్రతిష్ఠించిన శివలింగానికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా పోల్కంపల్లి శారద చంద్రమౌళీశ్వర స్వామికి భక్తులు అభిషేకాలు, అర్చనలతో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు అనితా, శ్రీకాంత్‌రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

పేట మండలంలో..

నారాయణపేట రూరల్, జనవరి 1 : మండలంలోని జాజాపూర్, కొల్లంపల్లి, సింగారం, కోటకొండ, అప్పక్‌పల్లి, అప్పిరెడ్డిపల్లి, అంత్వార్, బైరంకొండ తోపాటు వివిధ గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికి కేక్ కట్ చేసి డ్యాన్స్‌లు చేశారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

మరికల్, ధన్వాడ మండలాల్లో..

మరికల్, జనవరి 1 : మరికల్, ధన్వాడ మండలాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి కేక్ కట్ చేసి యువత నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. సోమవారం ఉదయం ఆలయాల్లో ప్రత్యేక పూజలు, చర్చీల్లో ప్రార్థనలు చేశారు.

శాంతిభద్రతల పరిరక్షణే ముఖ్యం

నారాయణపేట, జనవరి 1 : శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు బాధ్యతగా వ్యవహరించాలని అదనపు ఎస్పీ నాగేంద్రుడు అన్నారు. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప ట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ శేఖర్‌బాబు, లలిత పాల్గొన్నారు.

నర్వ మండలంలో..

నర్వ, జనవరి 1 : మండలంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రజలకు తెలిపారు. ఎంపీపీ జయరాములు శెట్టి, జెడ్పీటీసీ జ్యోతికిరణ్, ప్రకాశ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వీణావతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి కేక్‌కట్ చేశారు. ఎస్సై కురుమ య్య పోలీస్‌స్టేషన్‌లో కేక్‌కట్ చేసి సిబ్బంది పంచిపెట్టారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, జనవరి 1 : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో 2024 నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం రాత్రి ఆయా గ్రామాల్లో యువకులు కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. సోమవారం గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. ఫతేపూర్ మైసమ్మ ఆలయం, గురుకుంట సాయిబాబ ఆలయం, నవాబ్‌పేట పెద్ద శివాలయంలో భక్తులు పూజలు చేపట్టారు.

నారాయణపేట : జాజాపూర్‌లో కేక్‌కట్ చేస్తున్న చిన్నారులు

నవాబ్‌పేట : కారుకొండలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు.

అనాథలకు అండగా నిలవాలి

- కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జనవరి 1 : రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఏనుగొండలో నిర్వహిస్తున్న శాంతివనం సన్నిధి ఆశ్రమ అభివృద్ధికి సహకారం అందిస్తానని కలెక్టర్ రవినాయక్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం కలెక్టర్ తన సతీమణి కునందినితో కలిసి సన్నిధి, శాంతివనం అనాథాశ్రమాలను సందర్శించి చిన్నారుల మధ్య కేక్ కట్ చేశారు. పండ్లు, స్వీట్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతోమంది దాతలు ముందుకువచ్చి అనాథాశ్రమ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. రెడ్‌క్రాస్ అనాథాశ్రమంలో తల్లిదండ్రులు లేని చిన్నారులతోపాటు ఎంతోమంది కంటి చూపులేని వారు, చెవిటి, మూగవారు విద్యనభ్యసిస్తుండడం అభినందనీయమన్నారు. తనవంతుగా తగిన సహాయ సహకారాలు అందిస్తానని కలెక్టర్ చెప్పారు. కలెక్టర్ సతీమణి కునందిని, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ లయన్ నటరాజ్, వైస్ చైర్మన్ డాక్టర్ శామ్యూల్, ట్రెజరర్ జగపతి రావు, జూనియర్ రెడ్‌క్రాస్ సభ్యులు అశ్విని చంద్రశేఖర్, కమిటీ సభ్యులు భీంరెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

మహబూబ్‌నగర్‌టౌన్, జవనరి 1 : చత్తీస్‌ఘడ్‌లో ఈనెల 4 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి అండర్-17 బాస్కెట్‌బాల్ టోర్నీలో పాల్గొనే రాష్ట్ర జట్టుకు జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. బాలుర జట్టులో తక్షశిల స్కూల్ విద్యార్థి అబ్దుల్‌అప్సన్‌కు, బాలికల జట్టుకు ఫాతిమా స్కూల్ విద్యార్థిని హర్షితకు చోటుదక్కింది. ఈ సందర్భంగా ప్రతినిధులు జాకీర్‌అడ్వకేట్, హైదర్, ఖలీల్ అభినందించారు.

తైక్వాండోకు మరింత ప్రాధాన్యత

జిల్లాలో తైక్వాండోకు మరింత ప్రాధాన్యతను ఇస్తామని ఆ సంఘం జిల్లా కార్యదర్శి సురేందర్‌బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలుర కళాశాల మైదానంలో సోమవారం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నారు.

జాతీయ నెట్‌బాల్ పోటీలకు..

జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ధన్వాడ, జనవరి 1 : జనవరి 3వ తేదీ నుంచి ఢిల్లీలో నిర్వహించనున్న జాతీయ నెట్‌బాల్ పోటీలకు అండర్-14,19 విభాగాల్లో మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన పరమేశ్, సిద్ధు, అశోక్, అవినాష్ ఎంపికైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజరాం తెలిపారు. కొండాపూర్ నెట్‌బాల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణలో విద్యార్థులు ప్రతిభకనబర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపికకావడం హర్షణీయమన్నారు. విద్యార్థుల ఎంపికపై కోచ్ రామోమన్‌గౌడ్, పీఈటీ సుగుణాకర్, వైస్ ప్రిన్సిపాల్ సురేశ్‌రావు, నాగమణి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

దేవరకద్రరూరల్(కౌకుంట్ల), జనవరి 1 : క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడలతో వివిధ గ్రామాల క్రీడాకారులతో స్నేహభావం పెరుగుతుందని ప్రముఖ సామాజికవేత్త షేఖ్ అబ్దుల్ జహంగీర్ పేర్కొన్నారు. కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన సామాజికవేత్త షేఖ్ జహంగీర్ తన తండ్రి షేక్ అబ్దుల్ గఫార్ జ్ఞాపకార్థం షేక్‌అబ్దుల్ గఫార్ స్మారక ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సోమవారం మండల నాయకులతో కలిసి జహంగీర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కిష్టన్న, పీఏసీసీఎస్ డైరెక్టర్ కృష్ణగోపాల్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శివరాజు ఉన్నారు.

ముస్లిం ఎంప్లాయీస్ జేఏసీ కమిటీ ఎన్నిక

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 1 : తెలంగాణ ముస్లిం ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీని సోమవారం జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా ఎనుకున్నారు. జేఏసీ జిల్లా కన్వీనర్‌గా మక్బూల్‌అహ్మద్, చైర్మన్‌గా మెహరుజుల్లాఖాన్, ప్రధాన కార్యదర్శి జహంగీర్ అలీ, కోశాధికారి గౌస్‌మొహియొద్దీన్, ప్రచార కార్యదర్శులుగా మన్సూర్‌అలీ, రవూఫ్, జాయింట్ సెక్రటరీలుగా అత్తర్‌అహ్మద్ ఇబ్రహీం, అబ్దుల్‌ఖాదీర్, యూనుస్, మహిళ సెక్రటరీలుగా నూర్జహాన్, కౌసర్‌జహాన్‌లను ఎనుకున్నారు. కార్యక్రమంలో అబ్దుల్‌ఖయ్యూం, హక్, రఫీక్, అశ్వాక్, ఖలీద్, సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

నేడు దరఖాస్తుల స్వీకరణ

నర్వ, జనవరి 1 : మండలంలోని ఉందెకోడ్, జంగంరెడ్డిపల్లి గ్రామాల్లో మంగళవారం ఉదయం 8గంటల నుంచి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకారణ ఉంటుందని ఎంపీపీ జయరాములుశెట్టి తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అభయహస్తం దరఖాస్తుల స్వీకరణను ఉందెకోడ్, జంగంరెడ్డిపల్లి గ్రామాల్లో అధికారులు నిర్వహిస్తారని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

న్యూ ఇయర్ వేడుకల్లో అపశృతి

నవాబ్‌పేట, జనవరి 1 : మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి న్యూయర్ వేడుకల్లో అపశృతి చోటుచేసుకున్నది. తన స్నేహితులతో నూతన సంవత్సర వేడుకలు సరదగా గడిపి ఇంటికి చేరుకునేందుకు బయలుదేరిన ఓ యువకుడిని రోడ్డు ప్రమాదం పొట్టన పెట్టుకున్నది. కొత్త వసంతంలోకి అడుగిడిన కొద్ది క్షణాల్లోనే ఆ యువకుడు అనంతలోకాలకు వెళ్లి పోవడంతో నవాబ్‌పేట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం మేరకు నవాబ్‌పేట మండల కేంద్రానికి చెందిన ఎరుకలి సాయికుమార్(21) ఆదివారం అర్ధరాత్రి తన ద్విచక్రవాహనంతో ప్రమాదవశాత్తు కరెంటు స్తంభానికి ఢీకొని దుర్మరణం చెందాడు. సాయికుమార్ న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొని రాత్రి 2గంటల సమయంలో తన ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా.. ద్విచక్రవాహనం అదుపు తప్పి మార్కెట్ యార్డు ముందు గల కరెంటు స్తంభానికి ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. ఉన్న ఒక్కగానొక్క కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మృతుడి తల్లి అనుసూయ రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

చికిత్సపొందుతూ విద్యార్థి మృతి

మిడ్జిల్, జనవరి 1 : బ్రెయిన్ స్ట్రోక్‌తో ఓ విద్యార్థి హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చిక్సిత పొందుతూ మృతి సోమవారం చోటు చేసుకున్నది. కుటుంబ సభ్యుల కథనం మేరకు మిడ్జిల్ గ్రామానికి చెందిన పీఏసీసీఎస్ వైస్‌చైర్మన్ అల్వాల్‌రెడ్డి పెద్దకుమారుడు భానుప్రకాశ్‌రెడ్డి(22) హైదరాబాద్‌లోని బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. వారం రోజులుగా బ్రెయిన్ స్ట్రోక్ సమస్యతో హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చిక్సిత పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మిడ్జిల్, జనవరి 1 : నూతన సంవత్సరం వేడుకలను కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని వస్తూ ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన మండలంలోని చిల్వేర్‌లో చోటు చేసుకున్నది. ఎస్సై శివనాగేశ్వర్ కథనం మేరకు చిల్వేర్ గ్రామానికి చెందిన ఆంజనేయులు(32) బైక్‌పై మిడ్జిల్‌లోని తన అత్తగారి ఇంటి వద్ద భార్య పిల్లలుతో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకుందామని భార్యకు ఫోన్ చేసి కేక్ తీసుకొని వస్తుడంగా మున్ననూర్ కేఎల్ఐ కాల్వ సమీపంలో ప్రమాదవశాత్తు బైక్ కాల్వ బ్రిడ్జిని ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. ఆంజనేయులు మృతితో కుటుంబ సభ్యులకు తీవ్ర విషాదాన్ని నింపింది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై తెలిపారు.

భక్తిశ్రద్ధలతో మహాపడిపూజ

మక్తల్ టౌన్ : కలశ ఊరేగింపు నిర్వహిస్తున్న అయ్యప్ప మాలధారులు

పాలమూరు, జనవరి 1 : జిల్లా కేంద్రంలోని పరిమళగిరి రాఘవేంద్రస్వామి ఆలయంలో అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పడిపూజలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్పస్వామి నామస్మరణ ఏకాగ్రత, మానసిక ఒత్తిడిని జయించిప్రశాంతతను చేకూరుస్తుందన్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

నారాయణపేట టౌన్, జనవరి 1 : పట్టణంలోని యాద్గీర్ రోడ్డులోని అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం భక్తులు ప్రసన్నలక్ష్మి, రమేశ్ దంపతులు అయ్యప్ప మాలధారులకు అన్నదానం చేశారు. అంతకుముందు స్వామివారి మూలవిరాట్‌కు అభిషేకాలు, నైవేద్యం, తీర్థప్రసాద వితరణ చేశారు. అలాగే హైదరాబాద్ ఫిలింనగర్‌కు చెందిన 40మంది అయ్యప్ప భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు కేదార్‌నాథ్, గురుస్వాములు ఉమాపతి, బాలు, సురేశ్, రఘు, చందు, తిరుమలేశ్, గాయకుడు మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

మక్తల్ టౌన్, జనవరి 1 : అయ్యప్ప నామస్మరణతో మక్తల్ పట్టణం మార్మోగింది. అఖిలభారత అయ్యప్ప ప్రచార సేవా సమితి అనిల్ గురుస్వామి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో మహాపడి పూజ నిర్వహించారు. ఈశ్వరాలయం నుంచి కలశ ఊరేగింపు కుమార్ వాడి, యాదవనగర్, బ్రాహ్మణవాడి, నేతాజీనగర్, గాంధీచౌక్, రెడ్డినగర్, ఆజాద్ నగర్, అంబేద్కర్ కూడలి మీదుగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కనకాభిషేకంలో వచ్చిన డబ్బులను వేలంపాట నిర్వహించగా, రాజశేఖర్‌రెడ్డి గురుస్వామి రూ.5లక్షల 18వేలకు సొంతం చేసుకున్నారు. అనంతరం మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ప్రత్యేక పూజలు చేశారు.

పూజలు చేస్తున్న గురుస్వాములు, భక్తులు

భక్తి భావాన్ని అలవర్చుకోవాలి

పూజలుని ర్వహిస్తున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

- ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

నవాబ్‌పేట, జనవరి 1 : ప్రతిఒక్కరూ భక్తి భావాన్ని, ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని యన్మన్‌గండ్ల గ్రామ శివారులోని అయ్యప్ప కొండపై సోమవారం మండల అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యప్ప భక్తులు ప్రతి ఏడాది జనవరి 1వ తేదీన అయ్యప్ప కొండపై పెద్ద ఎత్తున మహాపడి పూజ నిర్వహించి ఆధ్యాత్మిక శోభను నెలకొల్పడం అభినందనీయమన్నారు. అయ్యప్ప కొండపై నిర్మించే దేవాలయ నిర్మాణానికి తన వంతు సహకరిస్తానని తెలిపారు.

కార్యక్రమంలో గురుస్వాములు వెంకటేశ్, జంగయ్య, జనార్దన్, బ్రహ్మం, రవికుమార్, సుదర్శన్, కృష్ణయ్య, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

గురురాఘవేంద్రస్వామి ప్రతిష్ఠాపన వేడుకలు

నారాయణపేట టౌన్, జనవరి 1 : పట్టణంలోని గురురాఘవేంద్రస్వామి వారి ఆలయంలో సోమవారం స్వామి వారి ప్రతిష్ఠాపన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి సుప్రభాతం, మహాపంచామృతాభిషేకం, తులసి అర్చన, పుష్పార్చన, భజన, పల్లకీసేవ, నైవేద్యం, సర్వసేవ, మహారథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో రాఘవేంద్ర సేవాసమితి సభ్యులు సీతారామ్ దీక్షిత్, రాఘవేంద్రరావు, లక్ష్మీకాంత్‌రావు, శ్రీనివాసరావు, జయతీర్థ, భక్తులు పాల్గొన్నారు.

శ్రీరాముడి అక్షింతలకు పూజలు

- ఇంటింటికీ అక్షింతలు పంపిణీ

ఊట్కూర్/నవాబ్‌పేట/నారాయణపేట టౌన్, జనవరి 1 : అయోధ్య శ్రీరాముడి అక్షింతలకు సోమవారం ఊట్కూరులోని గోశాల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపు నిర్వహించి ప్రజలకు అక్షింతలను పంపిణీ చేశారు. అదేవిధంగా నవాబ్‌పేట మండలం కారూర్ గ్రామంలో సోమవారం ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ తిరిగి అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. నారాయణపేట పట్టణంలోని పలు వార్డుల్లో సోమవారం వీహెచ్‌పీ నాయకులు, భక్తులు అయోధ్య నుంచి తీసుకొచ్చిన శ్రీరాముడి అక్షింతలను పం పిణీ చేశారు. శ్రీరామ నామ న్ని జపిస్తూ ఇంటింటికీ తిరుగుతూ మహిళలకు కుంకుమ పెట్టి అక్షింతలు, శ్రీరాముని కరపత్రాలు అందించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సోమవారం ఇంటింటికీ అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర అక్షింతలను పట్టణ సంయోజకులు మద్ది యాదిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీ హన్మంతు, వీహెచ్‌పీ నాయకులు కేశవరావు, నర్సింగప్ప, వెంకట్ నారాయణ, భాస్కర్, రమేశ్, రణవీర్, ఎంపీపీ అనంతయ్య, సర్పంచ్ లక్ష్మారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, కార్యకర్తలు వెంకటరవి, దయానంద్, చింటు, హరి, విశాల్ పాల్గొన్నారు.


పాలమూరు : అక్షింతలను పంపిణీ చేస్తున్న యాదిరెడ్డి

నారాయణపేటటౌన్ : అక్షింతలు పంపిణీ చేస్తున్న నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794